YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

16

# ముసురు – పాత్ర చిత్రణ

**పేరు : జి. నవదీప్**
**బి.ఎ.–2వ సం.**
**యస్.ఆర్.ఆర్. & సి.వి.ఆర్.**
**డిగ్రీ కాలేజి (ఎ),**
**సెల్ : 9573735736**

తెలుగు ఆధునిక సాహిత్యంలో కథానిక ప్రక్రియ ప్రజాదరణ పొందిన ప్రక్రియల్లో ప్రధానమైనది అని చెప్పవచ్చు. ఈ కథ సామాన్యుని సాధక బాధకాలను ప్రతిబింబించిందిగా తెలియజేస్తుంది. తెలుగు కథా సాహిత్యంలో ముసురు కథకి ప్రత్యేకత ఉందని చెప్పవచ్చు. కథా రచయిత పెద్దిభొట్ల సుబ్బరామయ్య గారు సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలించి రాసినట్లు ఈ కథ చదవడం ద్వారా మనకు తెలుస్తుంది. పాత్రలను అత్యంత సహజంగా చిత్రించడం ద్వారా కథకు సజీవత్వం సిద్ధించింది. పెద్దిభొట్ల సుబ్బరామయ్య గారి ఉపోద్ఘాతం

మానవ జీవితంలోని విషాద దృశ్యాలను నాలుగున్నర దశాబ్దాలుగా కలుగా, నవలలుగా చిత్రీకరిస్తున్న పెద్దిభొట్ల సుబ్బరామయ్య 1938 డిసెంబరు 15వ తేదీన గుంటూరులో జన్మించారు. ఆంధ్రా లయోలా కళాశాల తెలుగు శాఖలో 1957 నుండి నలభై ఏళ్ల పాటు అధ్యాపకునిగా పనిచేసి ఆ శాఖ అధ్యక్షునిగా 1996 డిసెంబరులో పదవీ విరమణ చేశారు. వీరు నయనతార, నీళ్ళు, ముసురు, పొగమంచు, కళ్ళజోడు, చిలకహంస, గాంధీని చూసినవాడు ఇవిగాక పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథల సంపుటాలను వెలువరించారు.

పెద్దిభొట్ల సుబ్బరామయ్య 1993లో తెలుగు విశ్వవిద్యాలయం వారి ఉత్తమ కథారచయిత పురస్కారం, 1998లో గోపీచంద్ స్మారక సాహిత్య పురస్కారం మరియు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుని అందుకున్నారు.

## 1.0 – ముసురు కథలోని పాత్రలు

ముసురు కథలో సింహాచలం, బంగారయ్య, సింగారవేలు, పెరియనాయకి, తిరపతి,

ఈ కథలోని పాత్రలు మన సమాజంలోని మనుషుల మనస్తత్వాలకు ప్రతిరూపాలు. వంటి పాత్రలు ఈ కథలో చిత్రించబడ్డాయి. ఈ కథలోని పాత్రలు మన సమాజంలోని మనుషుల మనస్తత్వాలకు గుర్నాధంవంటి పాత్రలు ఈ కథలో చిత్రించబడ్డాయి. ఈ కథలోని పాత్రలు మన సమాజంలోని మనుషుల మనస్తత్వాలకు ప్రతిరూపాలు.వంటి పాత్రలు ఈ కథలో చిత్రించబడ్డాయి.

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony, Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

**2.0 – సింహాచలం**

ఈ కథలో సింహాచలం పాత్ర ప్రధానమైనదిగా చెప్పవచ్చు. సింహాచలం బీడికొట్టు వ్యాపారి. ఈయన గడ్డం క్రింద చేయి ఆనించి కొండ మీద తెరలు తెరలుగా కురుస్తున్న వర్షం వంక చూస్తు "ఛీ! ఎదవ ముసురు..... ఐదు ఆరు రోజుల నుంచి ఒకటే వర్షం" అని సింహాచలం అనుకుంటూ వుంటాడు. ఇంతలో బంగారయ్య వస్తాడు.

బంగారయ్య తాటాకు గొడుగులో వచ్చి "బీడిలియ్యవయ్య....." అని సింహాచలాన్ని అడుగుతాడు. "నువ్వు తాగే బీడీలు లేవు. ఇయాల్టికి వేరేవి ఇస్తాను. ఈటితో సరిపుచ్చుకో ... రేపు ముసురు తెరపిస్తే ఎల్లి సరుకున్ని పట్టుకొస్తాను ... అన్నీ నిండుకుండయ్ ... " అని అంటాడు సింహాచలం.

అప్పుడు బంగారయ్య నవ్వుతూ నువ్వేం ఎల్తావులే .. బంగారం వంటి కోమటి ... సంగీతంతో .... సెడ్డాదంట .. ఇన్నాను .. ఇన్నాను అంతే ఇన్నానయ్య .. కలికాలం బుద్ధులట్టా ముంచుకొస్తా వుంటే నిన్నని ఏం లాభం? ఒక స్త్రీని ఇంట్లో పెట్టుకొని వుంటున్నావు ఎంతో సుఖపడుతూ ఉన్నట్లు ఉన్నావులే కానియ్ ... కానియ్ అని బంగారయ్య సింహాచలంతో ఎగతాళిగా మాట్లాడుతూ అక్కడ నుండి వెళ్లిపోతాడు.

తరువాత తిరుపతి అనే నలభై ఏళ్ల వాడు, బాగా తాగి, మనిషిలో నిలకడలేకుండా సింహాచలం వంక క్రూరంగా చూస్తూ, "ఏరా ! నా ముద్దుల అల్లుడా, అది 'లోపలే వుందా యింకా?' అని అడుగుతాడు, సింహాచలం తల ఊపి ఊరుకుంటాడు. "అవును .... వుంటుందిలే .... ఉండక మరింక యాడికి పొద్దీ పాపం .... మంచి మొగుడివి దొరికావు .. అదింక నిన్ను వొదిలిపెట్టుద్దా ... అసలు మేమంతా తెలివితక్కుల సన్నాసులం రా ... నువ్వొక్కడివే ఈడు తెలివి గల మొగోడివి .. అంతే మరి ... " అని తిరుపతి సింహాచలాన్ని అవహేళన చేస్తూ మాట్లాడుతాడు.

ఇలా వీళ్ళు ఏమి అన్నా కాని ఆవేశానికి లోను కాకుండా భావోద్వేగాలను నియంత్రించుకుని ఉంటాడు సింహాచలం. "ఇది మంచి చేసే మనిషికి ఉండవల్సిన లక్షణంగా కథకుడు సూచించాడు". ఒక మనిషి కష్టంలో ఉన్నప్పుడు ఎటువంటి ప్రయోజనాన్ని ఆశించకుండా సహాయపడే ఉత్తమ గుణం కలిగిన వ్యక్తిగా మనకు సింహాచలం కనిపిస్తాడు ఈ కథలో పేరినాయకి అనే ఆమె భర్తని కోల్పోయి ఏం చెయ్యలో దిక్కు తోచని సమయంలో ఆమెకి సింహాచలం ఆశ్రయం ఇస్తాడు. ఎవరు ఏం అన్నా అతను ఏం పట్టించుకోకుండా ఆమెని తన ఇంట్లో పెట్టుకుంటాడు. తరువాత పేరియనాయకి తల్లిదండ్రులకు ఉత్తరం రాస్తాడు. వాళ్ళు వచ్చి ఆమెను తీసుకుపోతారు. ఇలా అతను చేసే పని తనలోని పరోపకార గుణాన్ని చూచిస్తుంది.సింహాచలం తను చేస్తున్న సహాయానికి ఎన్ని ఆటంకాలు వచ్చిన నిరుత్సాహపడలేదు. చివరికి తను వివాహం చేసుకోవాలి అనుకున్నా లచ్చిని కూడా ఆమెకి సింహాచలం ఆశ్రయం ఇస్తాడు. ఎవరు ఏం అన్నా అతను ఏం పట్టించుకోకుండా ఆమెని తన

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
(TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY

వదులుకోవడానికి సిద్ధమోడాన్ని బట్టి తన త్యాగగుణం వెల్లడవుతుంది. ఇటువంటి వ్యక్తుల అవసరం సమాజానికి, ఎంతైనా ఉందని రచయిత సూచించారు.

**<u>3.0 – బంగారయ్య మరియు గుర్నాధం:</u>**

బంగారయ్య మరియు గుర్నాధం వాస్తవం తెలుసుకోకుండా సింహాచలాన్ని దూషిస్తారు. "బంగారం వంటి చక్కని పిల్లని ఇంట్లో పెట్టుకొని ... బయటికి తనకి ఏదో సహాయం చేస్తున్నా అనే పేరుతో .. బాగానే సుఖపడుతున్నట్లు ఉన్నావులే ... సుఖపడు ... సుఖపడు .." అని ఈ విధంగా సింహాచలాన్ని దూషిస్తూ ఎగతాళి చేస్తారు. ఈ విధంగా మన సమాజంలో చెప్పుడు మాటలు విని నిజానిజాలు తెలుసుకోకుండా దూషించే వ్యక్తులు చాలా చోట్ల ఎదురవుతారు.

**<u>4.0 – సింగారవేలు మరియు పేరియనాయకి</u>**

ఇక్కడ సింగారవేలు పాత్ర ప్రేమతో భవిష్యత్తుపై ఆలోచన లేకుండా బలి అయిపోయే ఎందరో యువకులకు ఒక నిదర్శనంగా చెప్పవచ్చు. సింగారవేలు పేరియనాయకని తన పెళ్లి నుంచి లేపుకు వచ్చి గుంటూరులో కాపురం పెడతాడు. ఒక రోజు ఒక వ్యక్తి "కిరసనాయిలు తాగితే కిక్కురమనకుండా సచ్చి ఊరుకుంటారు .... సంభాషణ ఈ దశలో ఉండగా సింగారవేలు ఒక్కసారిగా లేచి "కిరసనాయిలు తాగితే సచ్చిపోతారా? ఎవ్రా మాట అనేది?" అని అంటాడు.

"నేను ... నేనే అన్నాను మాట. ఏం? నువ్వు తాగుతావా? అని ఆ వ్యక్తి సింగారవేలుని ఛాలెంజ్ చేస్తాడు. "తాగుతాను ...... ... కిరసనాయిలు తాగుతాను ... ఎంత పందెం?" అని సింగారవేలు అడుగుతాడు. అబ్బో! గొప్ప మొనగాడు బయల్దేరాడయ్య, సరే ... పాతిక రూపాయలు పందెం కానియ్ తాగు ... అని ఆ వ్యక్తి అంటాడు. "డబ్బులు లేకపోవడంతో పాతిక రూపాయలు వస్తాయి" అనే ఆశతో సింగారవేలు ఆ పందెన్ని అంగీకరిస్తాడు.

సింగారవేలు సీసా కిరసనాయిలు గుక్కెడు గుక్కెడుగా తాగేసి విజేత అవుతాడు. అయితే అది తాగిన కొంత సమయం వరకు బాగానే ఉంటాడు. కాని ఆరోజు రాత్రి కడుపునొప్పి వచ్చి తీవ్రంగా ఇబ్బందిపడుతూ చనిపోతాడు. తనని నమ్మి వచ్చిన అమ్మాయికి అన్యాయం చేస్తాడు. ఇది పెద్దల మాట వినకుండా ముందు ఆలోచన లేకుండా ప్రేమ వ్యవహారాలు నడిపేవారికి ఈ పాత్ర. ఒక "చెంప పెట్టు" వంటిది.

**<u>5.0 – పేరియనాయకి:</u>**

అన్నం పున్యం ఎరుగని వయసులో సినిమాల ప్రభావంతోనో అయితే నేమి ఆడపిల్లలు ఆలోచన లేకుండా తీసుకునే నిర్ణయాలు. ఆ తరువాత వాళ్ళకి ఎన్ని ఇబ్బందులు కలిగిస్తాయో ఈ పాత్ర ద్వారా కధారచయిత తెలియజేశారు. సింహాచలం లాంటి వ్యక్తి తనకు సహాయపడకపోతే తన జీవితం ఎలా ఉండేది అనేది మనం ఊహించడమే కష్టం. తనకి సహాయపడిన సింహాచలం గురించి తనను తీసుకొని వెళ్లడానికి వచ్చిన బంధువులకు గొప్పగా చెప్పడం ద్వారా తన కృతజ్ఞతను తెలియజేసింది.

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

మనం కష్టాల్లో ఉన్నప్పుడు సహాయపడిన వాళ్ళ పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలనే విషయాన్ని ఈ పాత్ర ద్వారా మనం గ్రహించవచ్చు.

**6.0 – తిరపతి:**

ఇతని కూతుర్ని ఇచ్చి వివాహం చేయాలనుకున్నా సింహాచలం దగ్గరకు వెళ్లి సింహాచలం చేసే మంచిని తెలుసుకోలేక అతన్ని మరియు అతను ఆశ్రయం ఇచ్చిన పేరియనాయకని నోటికి వచ్చినట్లుగా దూషిస్తూ తిడతాడు. ఇలా ఆవేశంలో ముత్యం లాంటి సింహాచలానికి తన కూతుర్ని దూరం చేస్తాడు.

**7.0 – ముగింపు:**

ఈ కథలో సమాజ స్వభావాన్ని మరియు వ్యక్తుల మనస్తత్వంలా వైరుధ్యాన్ని కళ్ళకు గట్టినట్లుగా పెద్దిభొట్ల సుబ్బరామయ్య గారు చిత్రించారు. సింహాచలం వంటి పాత్రలు ఎదుర్కొన్న మానసిక సంఘర్షణ ఈ కథకి బలాన్ని చేకూర్చింది అని చెప్పవచ్చు. మన జీవితాల్లో మంచి చెడులు ఎదురౌతు ఉంటాయి. “ఏ మార్గాన్ని అనుసరించాలి, ఏ మార్గాన్ని అనుసరించకూడదు అనేది ఎంపిక చేసుకోవడం మన చేతుల్లోనే ఉంటుంది.” మంచి చేయడానికి పూనుకున్నప్పుడు ఎన్ని సవాళ్ళు ఎదురైనా వెనుక అంగ్య వేయ్యకూడదనే సందేశాన్ని ఇవ్వడంలో పెద్దిభొట్ల సుబ్బరామయ్య గారు సఫలీకృతులు అయినారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

**ఆధారగ్రంధాలు:**

1. **పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథలు – పెద్దిభొట్ల సుబ్బరామయ్య**
2. **కథాశిల్పం – వొల్లంపాటి వెంకట సుబ్బయ్య**